క్లుప్తంగా

కమిషనర్ సుడిగాలి పర్యటన



వినాయక సాగర్‌ను పరిశీలిస్తున్న కమిషనర్

తిరుపతి తుడా: నగరంలో మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అదితి సింగ్ శనివారం సుడిగాలి పర్యటన చేశారు. 9, 33 డివిజన్‌లలో ఆమె ఉదయం ఐదు గంటలకే క్షేత్ర స్థాయి పర్యటనకు దిగారు. పారిశుధ్య కార్మికుల హాజరు, పారిశుధ్య నిర్వహణ, చెత్త సేకరణపై పరిశీలించారు. రైల్వే స్టేషన్ ఏరియా, బండ్ల వీధిని పరిశీలించారు. పెద్ద కాలువల్లో చెత్త తొలగించక పోవడంపై ఆరా తీశారు. గ్రూపు థియేటర్స్, బస్టాండ్ ఏరియాల్లో ప్రవహిస్తున్న పెద్ద కాలువలను శుభ్రపర్చేందుకు ఇంజినీరింగ్ సిబ్బందితో సమన్వయం చేసుకోవాలని హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అన్వేష్‌రెడ్డి కి సూచించారు. శానిటరీ సూపర్‌వైజర్ సుమతి పాల్గొన్నారు.

తహసీల్దార్ హత్య దురదృష్టకరం

తిరుపతి అర్బన్: విశాఖపట్నం రూరల్ తహసీల్దార్ రమణయ్యను గుర్తు తెలియని దుండగులు హత్య చేయడానికి తీవ్రంగా ఖండిస్తున్నట్లు తిరుపతి డివిజన్ వీఆర్‌ఓల సంఘం అధ్యక్షుడు చెంగల్రాయులు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఇలాంటి సంఘటనలు దురదృష్టకరంగా పేర్కొన్నారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో విశాఖ రూరల్ నుంచి విజయనగరం జిల్లాకు బదిలీ చేశారని వెల్లడించారు. హత్యకు పాల్పడిన వారిపై ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని వెల్లడించారు.

● అభినందనలు



తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ నూతన కమిషనర్ అదితిసింగ్‌ని తిరుపతి నగర డిప్యూటీ మేయర్ భూమన అభినయ్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. – తిరుపతి తుడా

గంట కేటాయిస్తే ఐదేళ్లు పనిచేస్తా...



ఆత్మీయ సమావేశానికి హాజరైన ఆటో కార్మిక అసోసియేషన్ నాయకులు



ఆటో అసోసియేషన్ సమావేశంలో మాట్లాడుతున్న భూమన అభినయ్‌రెడ్డి

- ఆటో కార్మిక అసోసియేషన్ నాయకులతో ఆత్మీయ సమావేశం
- డిప్యూటీ మేయర్ భూమన అభినయ్‌రెడ్డి

తిరుపతి మంగళం: రానున్న ఎన్నికల్లో ప్రజలు గంట సమయం ఓటు వేసేందుకు కేటాయిస్తే, నగర ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం ఐదేళ్లు బాధ్యతగా పనిచేస్తానని డిప్యూటీ మేయర్, వైఎస్ఆర్ సీపీ తిరుపతి సమన్వయకర్త భూమన అభినయ్‌రెడ్డి హామీ ఇచ్చారు. తిరుపతిలో ఆటోనగర్‌లో శనివారం కార్పొరేటర్ ఉమా అజయ్, అజయ్‌కుమార్ ఆధ్వర్యంలో ఎస్వీ ఆటో కార్మిక అసోసియేషన్ నాయకులు, సభ్యులతో అభినయ్‌రెడ్డి ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అభినయ్ మాట్లాడుతూ తిరుపతి డిప్యూటీ మేయర్‌గా ఉండి నగర అభివృద్ధికి ఎంతో కృషి చేశానని గుర్తు చేశారు. మాస్టర్‌ప్లాన్ రోడ్లు నిర్మించేటప్పుడు అనేక ఒడిదుడుకులు ఎదురైనా, ఎన్నికల సమయంలో ఓట్లు పడవని పలువురు హెచ్చరించినా అభివృద్ధే లక్ష్యంగా తిరుపతి నగరాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దామన్నారు. 22 మాస్టర్‌ప్లాన్ రోడ్ల నిర్మాణంతో తిరుపతి నగరంలోని రహదారులు స్వర్గధామంగా మారాయని సగర్వంగా చెప్పారు. రానున్న రోజుల్లో తిరుపతిని క్రైం ఫ్రీ సిటీగా, అత్యంత పరిశుభ్రమైన నగరంగా తీర్చిదిద్దనున్నట్లు చెప్పారు. మాట చెప్పి మరిచిపోయే తత్వం తనది కాదన్న విషయం ఇప్పటికే నగర ప్రజలకు తెలిసిందన్నారు. వచ్చే ఎన్నికల్లో తనకు మద్దతుగా ఉండి ఆశీర్వదించాలని డెప్యూటీ మేయర్ భూమన అభినయ్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు.

బలిజలంతా అభినయ్‌కి అండగా నిలుద్దాం



తిరుమలలో బలిజలతో సమావేశమైన డిప్యూటీ మేయర్ ముద్రనారాయణ

- నెలాఖరున తిరుపతిలో బలిజల సమావేశం
- డిప్యూటీ మేయర్ ముద్రనారాయణ

తిరుపతి మంగళం: రానున్న ఎన్నికల్లో తిరుపతి నగరంలోని బలిజలంతా ఏకమై తిరుపతి అభివృద్ధి ప్రదాతగా ప్రజల్లో పేరు సంపాదించుకున్న తిరుపతి సమన్వయకర్త భూమన అభినయ్‌రెడ్డిని ఆదరించి, వైఎస్ఆర్‌సీపీని గెలిపించుకుందామని తిరుపతి డిప్యూటీ మేయర్, బలిజ సంఘం నాయకులు ముద్రనారాయణ పిలుపునిచ్చారు. ఈ నెలాఖరున తిరుపతిలో బలిజలతో భారీ ఎత్తున సమావేశం నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో శనివారం తిరుమల బాలాజీనగర్‌లో బలిజలతో ఆయన సమావేశం నిర్వహించారు. తిరుపతిలో జరిగే బలిజల భారీ సమావేశానికి తిరుమలలోని బలిజలంతా తరలిరావాలని ముద్రనారాయణ పిలుపునిచ్చారు. రాష్ట్రంలో జగనన్న, తిరుపతిలో కరుణన్న బలిజలకు చేసిన మేలును గుర్తు చేశారు. ప్రతి ఎన్నికల్లో బలిజ నాయకులమంటూ కులాలను అడ్డం పెట్టుకుని ఓట్లు అడిగేందుకు సిద్ధమైపోతారని, వారికి ఎన్నికల సమయంలో బలిజలు గుర్తు వస్తారన్నారు. ఎన్నికల్లో కులాలను చూసి కాకుండా అభివృద్ధిని చూసి ఓట్లు వేయాలని కోరారు. భూమన కుటుంబంలో కులమతాలకు తావులేదని, అభిమానం, ఆప్యాయత, అభివృద్ధి మాత్రమే వారికి తెలిసిన రాజకీయమన్నారు. ఇప్పటికైనా కులాలు కూడు పెట్టవన్న విషయాన్ని బలిజలంతా గ్రహించాలన్నారు. తిరుపతిలో నిర్వహించే బలిజల సమావేశానికి అందరూ భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. బలిజ నాయకులు చిన్నముని, కేఎం సత్య, పాన్నాల చంద్ర, చందురాయల్, దొరైరాజ్, సురేష్‌రాయల్, మద్దాలి శేఖర్, రామూర్తి, మురళి, శ్రీధర్‌రాయల్, కిరణ్, ప్రవీణ్‌రాయల్, కుప్పయ్య పాల్గొన్నారు.

అంగన్‌వాడీల్లో ఉద్యోగాలు

తిరుపతి అర్బన్: తిరుపతి అర్బన్ ఐసీడీఎస్–రాస్ పరిధిలోని అంగన్‌వాడీ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోవాలని శనివారం ఓ ప్రకటనలో వెల్లడించారు. ఈ నెల 5 నుంచి 10వ తేదీ వరకు ఎయిర్ బైపాస్ రోడ్డులోని రాస్ కార్యాలయంలో దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. 10వ తరగతి ఉత్తీర్ణత ఉండాలని, 21–35ఏళ్ల వయస్సు వారు అర్హులుగా పేర్కొన్నారు. స్థానికంగా ఆధార్ కార్డు ఉండాలని స్పష్టం చేశారు. ఆటోనగర్‌లో అంగన్‌వాడీ కార్యకర్త పోస్ట్, జీవకోన, సాయినగర్, సప్తగిరి నగర్, చిన్నగుంట, కోటకొమ్మల వీధి, కొర్లగుంట–5లో అంగన్‌వాడీ సహాయకురాలు పోస్టులను భర్తీ చేయనున్నట్లు వివరించారు.

ఆరు అంతస్తుల అక్రమం



తిరుపతి తుడా: అలిపిరి రోడ్డు ఏపీ హౌసింగ్ కాలనీలో అక్రమ నిర్మాణం జోరుగా సాగుతోంది. మున్సిపల్ కార్పొరేషన్ టౌన్ ప్లానింగ్ నుంచి మూడు అంతస్తులకు అనుమతులు తీసుకున్న భవనం యజమాని అనధికారికంగా మరో మూడు అంతస్తులను అక్రమంగా నిర్మిస్తున్నారు. ఆ నిర్మాణంతో స్థానికులు ఇబ్బంది పడుతున్నారని అక్రమ నిర్మాణాన్ని అడ్డుకోవాలని పలువురు కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. అధికారులకు దీనిపై ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు. ఇప్పటికైనా స్పందించి అక్రమ నిర్మాణాన్ని అడ్డుకోవాలని కోరుతున్నారు.

బాధితునికి సీఎం ఆరోగ్య భరోసా

- రూ.10 లక్షల చెక్కును బాధితుడికి అందించిన చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి



రూ.10 లక్షల చెక్కును అందిస్తున్న తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి

తిరుపతి రూరల్: లివర్ సమస్యతో బాధపడుతున్న పాకాల మండలం దామలచెరువుకు చెందిన అహ్మద్ బాషాకు వైద్య ఖర్చుల కోసం రూ.10 లక్షల ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ విడుదల అయింది. తుమ్మలగుంటలో తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి చేతుల మీదుగ శనివారం రూ.10 లక్షల చెక్కును అహ్మద్‌బాషా భార్య రజియాకు మోహిత్ రెడ్డి అందజేశారు. ఆపత్కాలంలో.. అత్యవసర పరిస్థితుల్లో ఇంత పెద్ద మొత్తం రావడంపై సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి, చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డికి, చెవిరెడ్డి మోహిత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. అనారోగ్య సమస్యలకు దూరంగా ఉండాలని, మెరుగైన ఆరోగ్యం కోసం చెడు అలవాట్లను దూరం చేసుకోవాలని తుడా చైర్మన్ మోహిత్ రెడ్డి కోరారు.

సంక్షేమ సారథి.. జగనన్నకు జేజేలు



కందులవారిపల్లిలో గడపగడపకు మన ప్రభుత్వంలో పర్యటిస్తున్న చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి

- గడప గడపలో చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డికి అపూర్వ స్వాగతం
- కర్పూర హారతులతో ఆత్మీయ పలకరింపు
- ఎమ్మెల్యే చెవిరెడ్డి చేసిన మేలును గుర్తు చేసుకున్న జనం

చంద్రగిరి: సంక్షేమ పథకాలతో పేదల బతుకులు మార్చుతున్న సంక్షేమ రథ సారథి జగనన్నకు అక్కడి జనం జేజేలు పలికారు. రాజకీయ పార్టీలతో సంబంధం లేకుండా అభివృద్ధి పనులను పూర్తి చేసి కష్టంలో నేనున్నాను అంటూ అండగా నిలిచిన ఎమ్మెల్యే చెవిరెడ్డి చేసిన మేలును గుర్తు చేసుకున్నారు. చంద్రగిరి మండలం కందులవారి పల్లి పంచాయతీ పరిధిలోని అన్ని గ్రామాల్లో శనివారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎంపీపీ హేమేంద్రకుమార్ రెడ్డి, జెడ్పీటీసీ చిల్లకూరి యుగంధర్‌రెడ్డిలతో కలసి చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి నిర్వహించారు. గ్రామ శివార్లలో స్థానిక ప్రజలు గజ మాలలు వేసి పూలతో అపూర్వ స్వాగతం పలికారు. ఆ తర్వాత గ్రామ దేవతలకు పూజలు చేసిన హర్షిత్‌రెడ్డి ఆపై ప్రతి గడపలో సంక్షేమ పథకాల జాబితాను అందిస్తూ వచ్చే ఎన్నికల్లో చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. అభివృద్ధి పనులు కొనసాగాలంటే మోహిత్‌రెడ్డిని ఆదరించి, జగనన్నను సీఎంగా చూడాలని అభ్యర్థించారు.

కరోనా కష్టంలో చేసిన సాయం మరువలేం

కరోనా సమయంలో ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి చేసిన మేలును మరువలేమని స్థానిక ప్రజలు గుర్తు చేసుకున్నారు. కరోనా కష్టంలోనే కాదు, వరదలు వచ్చినప్పుడు కూడా ఎవ్వరికి ఏ అవసరం ఉన్నా ఆయనే ముందుకు వచ్చి సాయం చేశారని, అడగకనే అన్నీ ఇచ్చే నాయకుడు దొరకడం తమ అదృష్టమని ఆనందం వ్యక్తం చేశారు. పలు చోట్ల కర్పూర హారతులతో చెవిరెడ్డి బిడ్డ హర్షిత్‌రెడ్డికి ఆత్మీయ స్వాగతం పలికిన మహిళలు వచ్చే ఎన్నికల్లో మోహిత్ రెడ్డిని ఆదరిస్తామని మాట ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కొటాల చంద్రశేఖర్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు భోస్ చంద్రారెడ్డి, ఎంపీటీసీ రాజయ్య, నాయకులు శ్రీనివాసులురెడ్డి, పవన్ రెడ్డి, కృష్ణమూర్తి నాయుడు, వినోద్, రాజ్‌కుమార్ నాయుడు, మోనిష్, కుప్పిరెడ్డి భాస్కర్‌రెడ్డి, విరుపాక్షి ప్రసాద్ రెడ్డి, పసల నాగరాజు, సాగర్, మదన్, ప్రవీణ్, స్థానిక ప్రజా ప్రతినిధులు, పార్టీ నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వచ్చారు.

ప్రజా సింహగర్జన సభను జయప్రదం చేయండి



మాట్లాడుతున్న లాకా వెంగళరావు యాదవ్

తిరుపతి కల్చరల్: బీసీల హక్కుల సాధనే లక్ష్యంగా ఆదివారం సాయంత్రం 4 గంటలకు ఇందిరామైదానంలో నిర్వహించే ప్రజా సింహ గర్జన సభకు బీసీలందరూ పాల్గొని జయప్రదం చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లాకా వెంగళరావు యాదవ్, బీసీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు అన్నా రామచంద్రయాదవ్ పిలుపు నిచ్చారు. శనివారం ప్రెస్‌క్లబ్‌లో వారు మాట్లాడారు. బీసీలను ఓటు బ్యాంకుగా వినియోగించుకున్న గత పాలకులు వారి సంక్షేమాన్ని విస్మరించారన్నారు. రాజ్యాంగ పరంగా బీసీలకు రావాల్సి హక్కులను కల్పించాలని అనేక పోరాటాలు చేసిన కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడంతో బీసీలు అన్ని రంగాలలో వెనుబడ్డారన్నారు. కేంద్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ఎండగడుతూ బీసీలకు న్యాయబద్ధమైన హక్కులను సాధించేందుకు సన్నద్ధం కావాలన్నారు. రాష్ట్రంలో బీసీలకు 90 అసెంబ్లీ స్థానాలు, 13 పార్లమెంట్ స్థానాలను అన్ని రాజకీయ పార్టీలు సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. మహిళా రిజర్వేషన్లు బిల్లులో బీసీ మహిళలకు సబ్ కోటా కల్పించాలన్నారు. ఈ మేరకు గత డిసెంబర్ 7న శ్రీకాకుళం జిల్లా ఇచ్చాపురం నుంచి చేపట్టిన మరో స్వాతంత్ర పోరాట రథయాత్ర తిరుపతికి చేరుకుందన్నారు. బహిరంగ సభకు ప్రముఖ బీసీ నేతలు బీద మస్తాన్‌రావు, ఆర్.కృష్ణయ్య హాజరై ప్రసంగిస్తారని తెలిపారు. బీసీ నేతలు వై.నూకానమ్మ, తురక అమరనాథ్, జగన్నాథం, మాసుమయ్య, వెంకటరమణ, అశోక్ సామ్రాట్, బుజ్జి, రఫీ తదితరులు పాల్గొన్నారు.





సంస్కృతాన్ని సామాన్యుడికి చేరువ చేయాలి

తిరుపతి సిటీ: సంస్కృత భాషను సామాన్య ప్రజానీకానికి చేరువ చేయడమే జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం లక్ష్యమని వర్సిటీ విశిష్టద్వైత విభాగం అధ్యక్షుడు, ఫైనాన్స్ ఆఫీసర్ ఆచార్య రాఘవన్ పేర్కొన్నారు. శనివారం వర్సిటీ చెలికాని అన్నారావు సభా మందిరంలో సంస్కృత భాషను సరళంగా, సులభంగా ఎలా నేర్చుకోవాలనే అంశంపై జరిగిన అవగాహన సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగించారు. ప్రతి విద్యార్థి సరళ సంస్కృతాన్ని నేర్చుకుని సమాజంలోని ప్రజలకు నేర్పించాల్సి అవసరముందన్నారు. డీన్ ఆఫ్ స్టూడెంట్స్ వెల్ఫేర్ ఆచార్య దక్షిణమూర్తి శర్మ మాట్లాడుతూ సంస్కృతాన్ని జన భాషగా గుర్తింపు తేవడానికి ప్రతి వ్యక్తి కృషి చేయాలని సూచించారు.

కార్మికులకు న్యాయం చేయాలని వినతి

తిరుపతి తుడా: రుయా ఆసుపత్రిలో పారిశుధ్య కార్మికులకు జరుగుతున్న అన్యాయంపై విచారణ చేపట్టి తగిన న్యాయం చేయాలని ఏఐటీయూసీ నాయకులు జిల్లా కలెక్టర్ లక్ష్మీశకు వినతిపత్రాన్ని అందజేశారు. రుయా ఆసుపత్రి పరిశీలనకు వచ్చిన కలెక్టర్‌ను ఏఐటీయూసీ నాయకులు కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు కలెక్టర్‌తో మాట్లాడుతూ కార్మికుల వేతనాలను జీఓ ప్రకారం రూ.16 వేలు చెల్లించాల్సి ఉందన్నారు. నిబంధనలకు విరుద్ధంగా రూ.11 వేలు చెల్లిస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఏ–1 క్రాంట్రాక్టు సంస్థపై పూర్తి స్థాయి విచారణ చేపట్టి కార్మికులను న్యాయం చేయాలని వారు కోరారు. ఏఐటీయూసీ నాయకులు రాధాకృష్ణ, చంద్రశేఖర్ రెడ్డి, రాజ, శివ కుమార్, మహేంద్ర తదితరులు పాల్గొన్నారు.

యుద్ధప్రాతిపదికన పేదల ఇళ్ల రిజిస్ట్రేషన్లు



లబ్ధిదారులతో మాట్లాడుతున్న కలెక్టర్

తిరుపతి రూరల్: పేదలందరికీ సొంత ఇళ్లు ఉండాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నవరత్నాలు – పేదలందరికీ ఇళ్లు కార్యక్రమంలో భాగంగా పేదలకు ఇచ్చిన ఇంటి పట్టాల రిజిస్ట్రేషన్ల ప్రక్రియను యుద్ధప్రతిపాదికన పూర్తి చేయాలని కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశ ఆదేశించారు. తిరుపతి రూరల్ మండలం, దుర్గసముద్రం సచివాలయంలో జరుగుతున్న నవరత్నాలు–పేదలందరికీ ఇళ్లు కార్యక్రమం కింద ఇచ్చిన ఇంటి పట్టాలపై సర్వహక్కులు కల్పించే రిజిస్ట్రేషన్ ప్రక్రియను శనివారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. పలువురు లబ్ధిదారులతో మాట్లాడి వారికి ఇంటి పట్టా రిజిస్ట్రేషన్ ఆవశ్యకతను వివరించారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తిగా ఉచితంగా రాష్ట్ర ప్రభుత్వమే చేయిస్తుందన్నారు. తిరుపతి ఆర్డీఓ నిషాంత్‌రెడ్డి, ఎంపీడీఓ రమేష్‌బాబు, సర్పంచ్ ప్రసాద్‌రెడ్డి, ఎంపీటీసీ ఆదెం మునిరెడ్డి, జిల్లా గృహనిర్మాణశాఖ అధికారి వేంకటేశ్వరరావు, డీఈలు మోహన్, శ్రీరామ్‌రెడ్డి, ఆర్ఐ శివ, వీఆర్వో రమేష్ పాల్గొన్నారు.

ఎం.కొంగారెడ్డిపల్లెలో..

చంద్రగిరి: మండల పరిధిలోని ఎం.కొంగరవారిపల్లి లేఅవుట్‌ను కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రణాళికా బద్ధంగా స్టేజ్ వారీగా ఇళ్ల నిర్మాణంలో పురోగతి ఉండాలని సిబ్బందిని ఆదేశించారు. తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలోని పేదలకు మంజూరైన 5,924 ఇళ్లలో ఆప్షన్ 3 కింద చేపట్టిన 4,786 గృహాల్లో పురోగతిలో ఉన్న మిద్దె స్థాయి, పైకప్పు స్థాయిలో ఉన్న 1,036 గృహాలను త్వరితగతిన పూర్తిచేసేలా చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం లేఅవుట్‌లోని సిమెంట్ ఇటుకల యూనిట్, కంకర యూనిట్‌లను పరిశీలించారు.

క్లుప్తంగా

బస్సు ఢీకొని ముగ్గురికి గాయాలు

చంద్రగిరి: ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో ముగ్గురు గాయాలపాలైన ఘటన తిరుపతి–మదనపల్లె జాతీయ రహదారి కల్యాణీ డ్యాం సమీపంలో శనివారం చోటు చేసుకుంది. స్థానికుల వివరాల మేరకు.. తిరుపతి రూరల్ మండలం అడపారెడ్డిపల్లికి చెందిన సుందరరామిరెడ్డి, ఈశ్వరయ్య, చంద్రయ్యలు వ్యక్తిగత పనులపై భాకరాపేటకు ద్విచక్ర వాహనంలో వెళ్లారు. పనులు ముగించుకుని తిగిరి వస్తున్న క్రమంలో కల్యాణీ డ్యాం సమీపంలో వెనుక నుంచి ఆర్టీసీ బస్సు ఢీకొంది. ఈ ప్రమాదంలో ముగ్గురు గాయాలపాలయ్యారు. సమాచారం అందుకున్న 108 ఆంబులెన్స్ ఘటన స్థలానికి చేరుకుని క్షతగాత్రులను తిరుపతి రుయాకు తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసును దర్యాప్తు చేస్తున్నారు.

తహసీల్దార్‌కు ఘన సన్మానం



తహశీల్దార్ చిన్న వెంకటేశ్వర్లును సన్మానిస్తున్న రెవెన్యూ సిబ్బంది, ప్రజాప్రతినిధులు

రామచంద్రాపురం: తహసీల్దార్ చిన్న వెంకటేశ్వర్లు కర్నూలు జిల్లా నంద్యాలకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ సిబ్బంది, ప్రజాప్రతినిధులు శనివారం ఘనంగా సన్మానించారు. అనంతరం జడ్పీటీసీ ఢిల్లీరాణి మాట్లాడుతూ ప్రజలందరికీ అందుబాటులో ఉండి భూసమస్యల పరిష్కారాలపై ప్రత్యేక చొరవ చూపారన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

గంజాయిపై సెబ్ ఉక్కుపాదం



ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసిన తిరుపతి రూరల్ సెబ్ సీఐ భీమలింగం

తిరుపతి రూరల్: మండలంలో గంజాయి విక్రేతలపై సెబ్ అధికారులు ఉక్కుపాదం మోపుతున్నారు. తిరుపతి రూరల్ సెబ్ సీఐ భీమలింగం ఆధ్వర్యంలో అధికారులు శనివారం తిరుచానూరు శివారులో దాడులు చేపట్టారు. శివజ్యోతీనగర్‌కు చెందిన చెరుకూరి రాజు, అంబేడ్కర్‌నగర్‌కు చెందిన శివాల నవీన్‌లను అరెస్ట్ చేశారు. వారి నుంచి రెండు కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. వారిని విచారించగా తేజా అనే వ్యక్తి నుంచి గంజాయిని కొనుగోలు చేస్తున్నట్లు అంగీకరించారు. నిందితులు రాజు, నవీన్‌లకు రిమాండ్ విధించినట్లు తెలిపారు. దాడుల్లో సెబ్ స్టేషన్ అధికారులు రవి, చిరంజీవి, అశోక్, మహేష్ పాల్గొన్నారు.



ఆరోగ్య భరోసా

తిరుపతి రూరల్: లివర్ సమస్యతో బాధపడుతున్న పాకాల మండలం దామలచెరువుకు చెందిన అహ్మద్ బాషాకు వైద్య ఖర్చుల కోసం రూ.10 లక్షల ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ విడుదల అయింది. తుమ్మలగుంటలో తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి చేతుల మీదుగ శనివారం రూ.10 లక్షల చెక్కును అహ్మద్‌బాషా భార్య రజియాకు మోహిత్‌రెడ్డి అందజేశారు. ఆపత్కాలంలో.. అత్యవసర పరిస్థితుల్లో ఇంత పెద్ద మొత్తం రావడంపై సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి, చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డికి, చెవిరెడ్డి మోహిత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. అనారోగ్య సమస్యలకు దూరంగా ఉండాలని, మెరుగైన ఆరోగ్యం కోసం చెడు అలవాట్లను దూరం చేసుకోవాలని తుడా చైర్మన్ మోహిత్‌రెడ్డి కోరారు.

సంక్షేమ సారథి.. జగనన్నకు జేజేలు

- గడప గడపలో చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డికి అపూర్వ స్వాగతం
- కర్పూర హారతులతో ఆత్మీయ పలకరింపు
- ఎమ్మెల్యే చెవిరెడ్డి చేసిన మేలును గుర్తు చేసుకున్న జనం



కందులవారిపల్లిలో గడపగడపకు మన ప్రభుత్వంలో పర్యటిస్తున్న చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి

చంద్రగిరి: సంక్షేమ పథకాలతో పేదల బతుకులు మార్చుతున్న సంక్షేమ రథ సారథి జగనన్నకు అక్కడి జనం జేజేలు పలికారు. రాజకీయ పార్టీలతో సంబంధం లేకుండా అభివృద్ధి పనులను పూర్తి చేసి కష్టంలో నేనున్నాను అంటూ అండగా నిలిచిన ఎమ్మెల్యే చెవిరెడ్డి చేసిన మేలును గుర్తు చేసుకున్నారు. చంద్రగిరి మండలం కందులవారిపల్లి పంచాయతీ పరిధిలోని అన్ని గ్రామాల్లో శనివారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎంపీపీ హేమేంద్రకుమార్ రెడ్డి, జెడ్పీటీసీ చిల్లకూరి యుగంధర్‌రెడ్డిలతో కలసి చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి నిర్వహించారు. గ్రామ శివార్లలో స్థానిక ప్రజలు గజ మాలలు వేసి పూలతో అపూర్వ స్వాగతం పలికారు. ఆ తర్వాత గ్రామ దేవతలకు పూజలు చేసిన హర్షిత్‌రెడ్డి ఆపై ప్రతి గడపలో సంక్షేమ పథకాల జాబితాను అందిస్తూ వచ్చే ఎన్నికల్లో చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. సంక్షేమ పథకాలు, ఇంత కాలం జరిగిన అభివృద్ధి పనులు యథావిధిగా కొనసాగాలంటే మోహిత్‌రెడ్డిని ఆదరించి, జగనన్నను ముఖ్యమంత్రిగా చూడాలని అభ్యర్థించారు.

కరోనా కష్టంలో చేసిన సాయం మరువలేం

కరోనా సమయంలో ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి చేసిన మేలును మరువలేమని స్థానిక ప్రజలు గుర్తు చేసుకున్నారు. కరోనా కష్టంలోనే కాదు, వరదలు వచ్చినప్పుడు కూడా ఎవ్వరికి ఏ అవసరం ఉన్నా ఆయనే ముందుకు వచ్చి సాయం చేశారని, అడగకనే అన్నీ ఇచ్చే నాయకుడు దొరకడం తమ అదృష్టమని ఆనందం వ్యక్తం చేశారు. పలు చోట్ల కర్పూర హారతులతో చెవిరెడ్డి బిడ్డ హర్షిత్‌రెడ్డికి ఆత్మీయ స్వాగతం పలికిన మహిళలు వచ్చే ఎన్నికల్లో మోహిత్ రెడ్డిని ఆదరిస్తామని మాట ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కొటాల చంద్రశేఖర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు భోస్ చంద్రారెడ్డి, ఎంపీటీసీ రాజయ్య, నాయకులు శ్రీనివాసులురెడ్డి, పవన్ రెడ్డి, కృష్ణమూర్తి నాయుడు, వినోద్, రాజ్‌కుమార్ నాయుడు, మోనిష్, కుప్పిరెడ్డి భాస్కర్‌రెడ్డి, విరుపాక్షి ప్రసాద్ రెడ్డి, పసల నాగరాజు, సాగర్, మదన్, ప్రవీణ్, స్థానిక ప్రజా ప్రతినిధులు, పార్టీ నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వచ్చారు.

నల్లబ్యాడ్జీలతో రెవెన్యూ ఉద్యోగుల నిరసన



నల్లబ్యాడ్జీలతో నిరసన తెలుపుతున్న రెవెన్యూ ఉద్యోగులు

చంద్రగిరి: రెవెన్యూ శాఖలో నిత్యం ప్రజా సేవలో ఉండే తహసీల్దార్‌ను అతి కిరాతకంగా హత్య చేయడం దారుణమని చంద్రగిరి రెవెన్యూ అధికారులు వాపోయారు. తహసీల్దార్ రమణయ్యను హత్య చేసిన వారిని శిక్షించాలంటూ డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం నల్లబ్యాడ్జీలతో విధులకు హాజరై, భోజన విరామ సమయంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తహసీల్దార్ రమణయ్య కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలియజేస్తున్నామన్నారు. హత్యకు కారకులను వెంటనే అరెస్ట్ చేయాలని, తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.

మాజీ ఎంపీటీసీకి మాతృవియోగం



మంగమ్మ పార్థివదేహానికి నివాళులర్పిస్తున్న చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి

- నివాళులర్పించిన చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి

చంద్రగిరి: ఐతేపల్లికి చెందిన మాజీ ఎంపీటీసీ మురగయ్య తల్లి మంగమ్మ అనారోగ్యంతో శుక్రవారం రాత్రి మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే చెవిరెడ్డి తనయుడు చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి ఐతేపల్లిలోని మాజీ ఎంపీటీసీ మురగయ్య నివాసానికి చేరుకుని మంగమ్మ మృతదేహానికి నివాళులర్పించారు. అనంతరం మురగయ్యతో పాటు వారి కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. దక్షిణ మండల అధ్యక్షుడు దేవారెడ్డి, సర్పంచ్ అగరాల భాస్కర్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్ కొటాల చంద్రశేఖర్‌రెడ్డి, మస్తాన్, స్థానిక నేతలు సందిపుట్టి బాలకృష్ణ, గోపాల్ శెట్టి, పఠాన్ రహీం, సోమశేఖర్, కుప్పిరెడ్డి భాస్కర్‌రెడ్డి, రఫి తదితరులు ఆయన వెంట ఉన్నారు.

ఆస్పత్రిలో చికిత్స పొందుతూ యువకుడి మృతి

పాకాల: మండలంలోని దామలచెరువు పంచాయతీ కేశవ హరిజనవాడ గ్రామానికి చెందిన యువకుడు మహేష్(21) తిరుపతి రుయా ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు . శనివారం స్థానికులు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు మంగళవారం రాత్రి గుండెకాయల జ్యోతిప్రసాద్, గుండెకాయల పార్వతీ దంపతులు ఇంట్లో నిద్రిస్తుండగా అగ్ని ప్రమాదం జరిగిన సంఘటన మండల ప్రజలకు తెలిసిందే. ఈ ప్రమాదంలో వీరిద్దరితో పాటు అదే ఇంటిలో ఉన్న మహేష్‌కు కూడా గాయాలయ్యాయి. ముగ్గురు క్షతగాత్రులను అదే రోజు 108 వాహనంలో చికిత్స నిమిత్తం తిరుపతి రుయా ఆసుపత్రికి తరలించారు. శనివారం రాత్రి చికిత్స పొందుతూ మహేష్ మృతి చెందాడు. గుర్తు తెలియని దుండగులు పెట్రోల్ పోసి ఇంటికి నిప్పంటించారని బంధువులు ఆరోపిస్తున్నారు. ఈ మేరకు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశామని వీలైనంత త్వరగా దుండగలను పట్టుకోవాలని కోరారు.

అంగన్‌వాడీల్లో ఉద్యోగాలు

తిరుపతి అర్బన్: తిరుపతి అర్బన్ ఐసీడీఎస్–రాస్ పరిధిలోని అంగన్‌వాడీ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోవాలని శనివారం ఓ ప్రకటనలో వెల్లడించారు. ఈ నెల 5 నుంచి 10వ తేదీ వరకు ఎయిర్ బైపాస్ రోడ్డులోని రాస్ కార్యాలయంలో దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు.

యుద్ధప్రాతిపదికన పేదల ఇళ్ల రిజిస్ట్రేషన్లు



లబ్ధిదారులతో మాట్లాడుతున్న కలెక్టర్

తిరుపతి రూరల్: పేదలందరికీ సొంత ఇళ్లు ఉండాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నవరత్నాలు – పేదలందరికీ ఇళ్లు కార్యక్రమంలో భాగంగా పేదలకు ఇచ్చిన ఇంటి పట్టాల రిజిస్ట్రేషన్ల ప్రక్రియను యుద్ధప్రతిపాదికన పూర్తి చేయాలని కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశ ఆదేశించారు. తిరుపతి రూరల్ మండలం, దుర్గసముద్రం సచివాలయంలో జరుగుతున్న నవరత్నాలు–పేదలందరికీ ఇళ్లు కార్యక్రమం కింద ఇచ్చిన ఇంటి పట్టాలపై సర్వహక్కులు కల్పించే రిజిస్ట్రేషన్ ప్రక్రియను శనివారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. పలువురు లబ్ధిదారులతో మాట్లాడి వారికి ఇంటి పట్టా రిజిస్ట్రేషన్ ఆవశ్యకతను వివరించారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తిగా ఉచితంగా రాష్ట్ర ప్రభుత్వంమే చేయిస్తుందన్నారు. తిరుపతి ఆర్డీఓ నిషాంత్‌రెడ్డి, ఎంపీడీఓ రమేష్‌బాబు, సర్పంచ్ ప్రసాద్ రెడ్డి, ఎంపీటీసీ ఆదెం మునిరెడ్డి, జిల్లా గృహనిర్మాణశాఖ అధికారి వేంకటేశ్వరరావు, డీఈలు మోహన్, శ్రీరామ్‌రెడ్డి, ఆర్ఐ శివ, వీఆర్వో రమేష్ పాల్గొన్నారు.

ఎం.కొంగారెడ్డిపల్లెలో..

చంద్రగిరి: మండల పరిధిలోని ఎం.కొంగరవారిపల్లి లేఅవుట్‌ను కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రణాళికా బద్ధంగా స్టేజ్ వారీగా ఇళ్ల నిర్మాణంలో పురోగతి ఉండాలని సిబ్బందిని ఆదేశించారు. తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలోని పేదలకు మంజూరైన 5,924 ఇళ్లలో ఆప్షన్ 3 కింద చేపట్టిన 4,786 గృహాల్లో పురోగతిలో ఉన్న మిద్దె స్థాయి, పైకప్పు స్థాయిలో ఉన్న 1,036 గృహాలను త్వరితగతిన పూర్తిచేసేలా చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం లేఅవుట్‌లోని సిమెంట్ ఇటుకల యూనిట్, కంకర యూనిట్‌లను పరిశీలించారు.

అన్నివర్గాలకు సంక్షేమ ఫలాలు



కరపత్రాలను గ్రామస్తులకు అందిస్తున్న సుధాకర్‌రెడ్డి, ధ్యానేష్‌రెడ్డి

రామచంద్రాపురం: అన్ని వర్గాలకు సంక్షేమ ఫలాలు అందించడమే లక్ష్యంగా జగనన్న ప్రభుత్వం పని చేస్తోందని మండల ఇన్‌చార్జి నల్లందుల సుధాకర్‌రెడ్డి, ధ్యానేష్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని కమ్మపల్లి ఏఏడబ్ల్యూ, రెడ్డి ఇండ్లు, గణేశ్వరపురం గ్రామాల్లో గడప గడపకు మన ప్రభుత్వం, పల్లెబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి ప్రతి గడపలోనూ మహిళలు మంగళ హారతులు పట్టారు. ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాల జాబితాను లబ్ధిదారులకు అందజేశారు. వచ్చే ఎన్నికల్లో తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని ఆదరించి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ ఢిల్లీ భానుకుమార్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి, వైఎస్ఆర్ సీపీ నాయకులు రాజేష్, గిరిధర్‌రెడ్డి, భాస్కర్ యాదవ్, మహేంద్రరెడ్డి, లక్ష్మీపతి రెడ్డి, మురళి, శంకర్, కోటీ యాదవ్, ప్రతాప్, భాస్కర్ రాయల్ పాల్గొన్నారు.

తొండవాడలో ముగిసిన కంటి వైద్య శిబిరం



కంటి ఆపరేషన్లు చేయించుకున్నవారితో మల్లం మోహన్ దంపతులు

చంద్రగిరి: జన్మభూమి రుణం తీర్చుకోవడానికి తమవంతుగా ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తొండవాడకు చెందిన ఎన్ఆర్ఐ దంపతులు మల్లం మోహన్, పద్మ అన్నారు. మండల పరిధిలోని తొండవాడ గ్రామ పంచాయతీ కార్యాలయం ప్రాంగణంలో జనవరి 26వ తేదీ నుంచి శనివారం వరకు వారం రోజులపాటు ఎన్ఆర్ఐ మల్లం మోహన్, ఆయన సతీమణి పద్మ సహకారంతో, చెన్నై శంకర నేత్రాలయం ఆధ్వర్యంలో అన్ని రకాల కంటి సమస్యలకు పరీక్షలు నిర్వహించి, కంటిలో శుక్లాలు ఉన్నవారికి ఉచితంగా ఆపరేషన్లు నిర్వహించారు. శనివారం ఉచిత కంటి వైద్య శిబిరం ముగింపు కార్యక్రమం నిర్వహించారు. డాక్టర్ వాసుదేవరెడ్డి, గిరిధర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ మల్లం చంద్రమౌళిరెడ్డి, అగరాల దేవారెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, జీబీకే మూర్తి తదితరులు పాల్గొన్నారు.